

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

మంగళవారం 05, ఆగస్టు 2025 పేజీలు - 8


### నల్గొండ జిల్లా కేంద్రంలో 13 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి "ఇందిరా భవన్"గా నామకరణం

**- ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం అందరిది**

**- రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**





**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

అత్యంత అధునాతన సౌకర్యాలతో నల్గొండ పట్టణం నడిబొడ్డున నిర్మించిన నల్గొండ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, మినిస్టర్ బంగ్లాకు ఇంద్ర భవన్ అని పేరు పెడుతున్నట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమా ఆటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. నల్లగొండ గడియారం సెంటర్లో 13 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని సోమవారం మంత్రి ప్రారంభించారు. 5 బెడ్ రూములు, వీడియో కాన్ఫరెన్స్ హాల్, స్టాఫ్ క్వార్టర్స్, సెక్యూరిటీ గదులతో అత్యంత అదనాతన సౌకర్యాలతో నిర్మించినట్లు తెలిపారు. పూజ కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ అందరికీ అందుబాటులో ఉండే విధంగా గడియారం సెంటర్లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని నిర్మించామని, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎమ్మెల్యే ఒక్కడిదే కాదని అందరిదని, రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు నల్గొండకు వచ్చినప్పుడు వసతి ఉండే విధంగా క్యాంపు కార్యాలయాన్ని నిర్మించామని తెలిపారు. అందుకే ఈ కార్యాలయానికి "ఇందిర భవన్" అని నామకరణం చేసినట్లు వెల్లడించారు. నల్గొండ జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంగా నడుస్తున్నాయని, అంతే కాక ఆయా నియోజకవర్గాలలో కొత్త పనులు మంజూరయ్యాయని తెలిపారు. నకిరేకల్ నియోజకవర్గంలో తహసిల్దార్, ఎంపీడీవో, పోలీస్ స్టేషన్, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాలకు 20 కోట్ల రూపాయలను మంజూరు చేస్తూ మంత్రి క్యాంప్ కార్యాలయంలో మొదటి ఫైల్ పై సంతకం పెట్టారు. అలాగే నకిరేకల్ వంద పడకల ఆసుపత్రిని నవంబర్లో ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ఇరిగేషన్ శాఖ ద్వారా బ్రాహ్మణ వెల్లేములకు నీటిని నింపినట్లే నార్కెట్పల్లి పెద్ద చెరువును కూడా నీటితో నింపి పూర్వ వైభవం తీసుకువచ్చి, కట్టను పటిష్టపరచడమే కాక, పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు 15 రోజుల్లో టెండర్లు పిలిచి పనులు చేపట్టనున్నామన్నారు. కోటి 20 లక్షల రూపాయలతో నిర్మించనున్న బ్రాహ్మణవెల్లేముల గ్రామపంచాయతీ భవనం దక్షిణ భారతదేశంలోనే ఆదర్శంగా ఉండేలా కట్టనున్నామని వెల్లడించారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో చింతపల్లి, నందిపాడు 2 బ్రిడ్జిలను హామ్ విధానంలో చేపట్టనున్నామని, పది రోజుల్లో పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే ప్రధాన రహదారి నుండి వై టిపిఎస్‌కు వెళ్లే రహదారి నిర్మాణానికి 260 కోట్ల రూపాయలతో టెండర్లు పూర్తి అయ్యాయని, భూసేకరణకు సంబంధించి 31 కోట్ల రూపాయలు తక్షణమే విడుదల చేసినట్లు మంత్రి వెల్లడించారు. హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు ఎల్బీ నగర్ నుంచి హయత్‌నగర్ వరకు డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ రోడ్డును నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోందని, కింది భాగంలో సర్వీస్ రోడ్, మధ్యలో ఎన్‌హెచ్-65 మార్గం అనుసంధానమవుతుందని, దానిపైన మెట్రో రైలు మార్గం ఉంటుందన్నారు. ఈ విషయంపై ఈనెల 5న కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిసి ఎలివేటెడ్ కారిడార్‌కి సంబంధించి ప్రతిపాదనలతో పాటు, ఎన్‌హెచ్ 65ను 8 లైన్లలో విస్తరించడానికి డీపీఆర్ కూడా సిద్ధం చేశామన్నారు. విజయవాడ-హైదరాబాద్ మధ్య గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేని కూడా నల్గొండ మధ్యలో పోయే విధంగా మంత్రి నితిన్ గడ్కరీతో చర్చిస్తామన్నారు. నల్గొండ జిల్లా ప్రభుత్వ ప్రధానాస్పత్రిలో నెలకు 750 ప్రసవాలు అవుతున్నాయని, ఉస్మానియా తర్వాత ఇదే మిగతా 3లో

# అల్బెండాజోల్ టాబ్లెట్ ద్వారా పిల్లలలో నులిపురుగుల నివారణ

**నిరుద్యోగులకి డిఇఇటి పోర్టల్ ద్వారా ఉద్యోగ సమాచారం**

**అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలి**

**ప్రజావాణి అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్**




సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : అల్బెండాజోల్ టాబ్లెట్ తీసుకోవటం ద్వారా పిల్లలలో నులిపురుగులను నివారించవచ్చని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సూచించారు.

మిగతా 3లో



### 200 కోట్ల వ్యాయంతో నిర్మించనున్న

# యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలకు భూమి పూజ

**- నల్గొండను విద్యా హబ్‌గా తీర్చిదిద్దుతాం**

**- రాష్ట్రంలోనే ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూలు మొదటిది కావాలి**

**- రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రాఫి శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**





**నల్గొండ జిల్లా బ్యూరో**

నల్గొండ జిల్లాను విద్యాహబ్‌గా తీర్చిదిద్దుతామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. అన్ని వర్గాల విద్యార్థులకు ఉత్తమమైన చదువులను అందించాలన్న లక్ష్యంతో నల్గొండ జిల్లా కేంద్రంలో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల రాష్ట్రంలోనే మొదటిది కావాలన్నారు. 9 నెలల్లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆయన ఆదేశించారు. సోమవారం నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని గంధం వారిగూడెంలో 200 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న యంగ్ ఇండియా మిగతా 3లో

సూర్య
www.suryaa.com
05-08-2025 మంగళవారం

# ఫీల్డ్ అసిస్టెంట్ భార్య మృతి పట్ల సంతాపం



మోతె, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని విభలాపురం గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ దారమల్ల ఉప్పలయ్య భార్య సుభద్ర అనారోగ్య సమస్యతో బాధపడుతూ ఆదివారం సాయంత్రం మృతి చెందింది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు లక్ష్మారెడ్డిలు పార్థీవ దేహం పై పూలమాల ఉంచి నివాళిలు ఆర్పించారు. అనంతరం మండల పరిషత్ అభివృద్ధి అధికారి తిప్పని ఆంజనేయులు, అదనపు కార్యక్రమ అధికారి శేసనాల నాగేష్, ఈ.సి దాసరి శ్రీహరి, టెక్నికల్ అసిస్టెంట్‌లు ఉమ్ల నాయక్, రామయ్య, కంప్యూటర్ ఆపరేటర్‌లు శ్రీనివాస్, మల్సూర్ ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు నివాళి అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలియజేశారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



సంస్థాన్‌నారాయణపురం, మేజర్‌న్యూస్ : నారాయణపురం మండలంలోని సర్వేల్ గ్రామానికి చెందిన చిలువేరు లింగస్వామి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. వారి కుటుంబాన్ని మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్లమల కృష్ణ రెడ్డి అభిమానులు పరామర్శించి వారి చేతుల మీదిగా 50 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా లింగస్వామి కుటుంబంలో ఉన్న పిల్లలకు గురుకుల పాఠశాలలో చదివించే బాధ్యత తానే తీసుకుంటానని భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గం చల్లమల యువసేన అధ్యక్షులు శ్రీరామోజు హరికుమార్, బోయ నర్సింహ్మా, ఎల్లంకి నరేష్ గౌడ్, పగిళ్ల శ్రీను, సికిలమెట్ల అనిత్, కాటం శ్రీశైలం యాదవ్, చర్ల కృష్ణ, సిలివేరు నవీన్, సిలివేరు శివ, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ అధికారులు న్యాయం చేయాలి

## భూమి ఆక్రమణకు ప్రయత్నం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

చివ్వెంల, మేజర్‌న్యూస్ : రెవెన్యూ అధికారులు తమ భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. యలగబోయిన శ్రీరాములు కుటుంబ సభ్యులపై చర్యలు తీసుకోవాలని బాధితులు మేడేబోయిన రామయ్య, పుల్లయ్య, నాగరాజులు సోమవారం మండల పరిధిలోని ఉండ్రుగొండ గ్రామంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. యలగబోయిన శ్రీరాములు కుటుంబ సభ్యులు తమ భూమిని అన్యాయంగా లాగుకోవడానికి ప్రయత్నం



చేస్తున్నారని తెలిపారు. యలగబోయిన శ్రీరాములు భూమి సర్వే నంబర్ 248ఊ కు మా భూమి సర్వే నంబర్ 252కు సంబంధం లేదన్నారు. తమకు వారసత్వంగా వస్తున్న భూమి కాబట్టి ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టి సర్వే చేయించి తమ భూమికి, తమకు రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దాసరి నగేష్, లక్ష్మమ్మ, విజయ, సునీత, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలకు అవసరమైన మందులను ఆసుపత్రిలో అందుబాటులో ఉంచాలి



నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ : గర్భిణీ స్త్రీలకు అవసరమైన మందులను ప్రభుత్వ ఆసుపత్రిలో ఉంచాలని బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్‌కుమార్ వైద్యులను కోరారు. సోమవారం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆయన సందర్శించి గర్భిణీలు, వైద్యులతో మాట్లాడారు. ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు ఎన్ఎస్ సెలైన్ బాటిల్ కూడా అందించలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన నారు. ప్రభుత్వ ఆసుపత్రికి రోగులకు అవసరమైన పరికరాలను వెంటనే ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చి మెరుగైన వైద్యం అందేలా చూడా లన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య తగ్గిందన్నారు. ఆసుపత్రికి అవసరమైన మందులను, పరికరాలను పదిరోజుల్లో సమ కూర్చాలని లేనియెడల ధర్నా చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో నియోజకవర్గ బిఆర్ఎస్వీ నాయకులు పల్లెపంగ నాగరాజు, షేక్ నాగుల్‌మీరా, షేక్ ఇంతియాజ్, కనుకు జోసెఫ్ పాల్గొన్నారు.

# ధర్మస్థలి ఘటనపై సిట్టింగ్ జడ్జిచే న్యాయ విచారణ జరపాలి




నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ : కర్ణాటక రాష్ట్రంలోని ధర్మస్థలి ఘటనపై సిట్టింగ్ జడ్జిచే న్యాయ విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని పిఓడబ్ల్యూ సూర్యాపేట జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక డిమాండ్ చేశారు. సోమవారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ గత రెండు ద శాబ్దాల నుండి ధర్మస్థలిలో అమ్మాయిలు, మహిళలను సుమారు 300 పైన అత్యాచారం చేసి ఎవరికి తె లియ కుండా తమ తప్పులను ప్రభుత్వ పెద్దల అండతోటి బయటకి రాకుండా కప్పిపుచ్చారన్నారు. ఏ ప్రభుత్వం ఉన్న ధర్మస్థలి వారు ఇచ్చేటి కాసులకు కుక్కర్తి పడి వాళ్లు చేస్తున్న ఘోరాలను అఘాయిత్యాలను దాచిపెడుతూ వాళ్లను కాపాడుకుంటూ వచ్చారన్నారు. కార్యక్రమంలో పిఓడబ్ల్యూ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మీపావని, రేష్మ, శ్యామల, మరియమ్మ, సత్యమ్మ, నాగేంద్ర, మల్లీశ్వరీ, మాలాంబీ పాల్గొన్నారు.

# పండుగ సాయన్న జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

## తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు పిట్టల అశోక్

బీబీనగర్, మేజర్‌న్యూస్ : ఆగస్టు 8వ తేదీన పండుగ సాయన్న జయంతిని పురస్కరించుకొని ముదిరాజ్ సంఘం మండల శాఖ తరపున సోమవారం మండల కేంద్రంలో పోస్టర్ ఆవిష్కరణ నిర్వహించారు. ఈ సందర్బంగా పిట్టల అశోక్ మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటం సాధించిన బహుజన వీరుడు పండుగ సాయన్న జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. పండుగ సాయన్న కేవలం భౌతికదోపిడీకి వ్యతిరేకంగా మాత్రమే కాదు, సామాజిక న్యాయం కోసం రాజ్యాధికారంలో బీసీలకు



న్యాయమైన వాటా కోసం పోరాటం సాగించారని అన్నారు. పండుగ సాయన్న ఆశయ సాధన కోసం బీసీలందరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కనకబోయిన గోపాల్ ముదిరాజ్, కొర్ని పాండు ముదిరాజ్, ఆరుముల్లా జహంగీర్, బొయిన కృష్ణ, సార నరసింహ, గుండెగాల్ల అశోక్, ఎర్రోళ్ల బాలరాజు పాల్గొన్నారు.

# దేవాలయాలలో శ్రావణ మాసం శోభ

## రామలింగేశ్వర స్వామి దేవాలయానికి పోటెత్తిన భక్తులు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండల వ్యాప్తంగా రెండవ సోమవారం శ్రావణమాసం సందర్భంగా ఆయా దేవాలయాలలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాల్ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో వేకువ జాము నుంచే భక్తులు శివయ్యను దర్శించుకుని ప్రత్యేక అభిషేకాలు పూజలు చేశారు. గోడకొండ్ల వేణు గోపాల స్వామి దేవాలయం మాజీ చైర్మన్ కాశగోని వరలక్ష్మి యాదయ్య కుమారుని పుట్టినరోజు సందర్భంగా రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక అర్చనలు పూజలు చేశారు. సోమవారం సందర్భంగా భక్తులు పోటెత్తారు. అదేవిధంగా శ్రావణ సోమవారం సందర్భంగా చింతపల్లి శివాలయంలో యాలకుల చూర్ణ జలంతో ప్రత్యేక అభిషేకం చేశారు. వందలాది మంది భక్తులు పాల్గొన్నారు. ఆలయ కమిటీ చైర్మన్ కే.వెంకటయ్య మాట్లాడుతూ ఈ గుడికి ప్రతిరోజు భక్తులు వస్తూ ఉంటారని, ఈ ఆలయ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు. సాయి బాబా గుడిలో శ్రావణ సోమవారం సందర్భంగా సాయి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేశారు.

# పేకాటరాయుళ్ల అరెస్ట్

చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామ శివారులో తిరుమల నాథ స్వామి గుట్టపై పేకాట ఆడుతున్న పొట్లపల్లి వెంకటేష్, సిరసు శ్రీను, సిరసు అతీష్, పొట్లపల్లి విష్ణు ప్రసాద్, చంద్రం అను ఐదుగురు వ్యక్తులను సోమవారం సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో అరెస్టు చేశారు. వారి వద్ద నుండి 5850 నగదు నాలుగు సెల్ ఫోన్లు, మూడు బైకులు, ఒక స్కూటీలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఎం.రవికుమార్ తెలిపారు.

# శివాలయంలో ఉత్సవ సేవ

యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదాద్రి అనుబంధ ఆలయం శివాలయంలో శ్రీ పర్వత వర్ధిని రామలింగేశ్వరుని ఆలయంలో సోమవారం పురస్కరించుకొని ప్రత్యేక పూజలు..యాదాద్రి శ్రీలక్ష్మీ నారసింహ స్వామి వారి ఆలయంలో నిత్య పూజలు కొనసాగుతున్నాయి. యాదాద్రి కొండ పై అనుబంధ దేవాలయం శివాలయంలో పర్వత వర్ధిని శ్రీ రామలింగేశ్వరుడుకి అర్చకులు రుద్రాభిషేకం, రుద్ర హోమం ప్రత్యేక పూజలు చేశారు, పార్వతీ దేవిని కొలుస్తూ శివాలయం ప్రధాన అర్చకులు ఆధ్వర్యంలోని అర్చకులు కుంకుమార్చన జరిపారు. ఉదయం, శివునికి అభిషేక పూజలు నిర్వహించారు. వివిధ రకాల పూలతో బిల్వ పత్రాలతో, ప్రత్యేకంగా అలంకరించి, స్వామి వారిని ఆరాధించారు. వేద మంత్రోచ్చారణ చేత ప్రత్యేక మంగళ హారతులతో స్వామి వారిని కొలిచారు. అనంతరం స్వామి వారిని భక్తులకు దర్శింపచేశారు. సోమవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం. 25,87,838.

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి "ఇందిరా భవన్"గా నామకరణం

(మొదటిపేజీ తరువాయి)

అతి పెద్ద ఆసుపత్రి అని అన్నారు. తిప్పర్తి, కనగల్ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలను 30 పడకల ఆసుపత్రులుగా తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. నల్గొండలో 200 కోట్ల రూపాయలతో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశామని, డిండి ఎత్తిపోతల పథకానికి టెండర్ ప్రక్రియ పూర్తయిందని, వచ్చే క్యాబినెట్లో ఏఎంఆర్ పి లైనింగ్ పనులకు జీవో వచ్చే విధంగా చూస్తామని, సంవత్సర కాలంలో లైనింగ్ పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. 1000 కోట్ల రూపాయల వ్యయంతో త్వరలోనే గంధ మల్ల పనులు చేపట్టనున్నమని చెప్పారు. మహాత్మా గాంధీ యూనివర్సిటీలో ఎం ఫార్మసీ, ఎల్ఎల్బి కోర్సులకు అన్ని ఏర్పాటు చేస్తున్నామని, వచ్చే వారం మహాత్మా గాంధీ యూనివర్సిటీలో ఎల్ఎల్బి, ఎం ఫార్మసీ భవనాల నిర్మాణానికి టెండర్లు ఇచ్చే విధంగా వచ్చే క్యాబినెట్లో అనుమతి తీసుకుంటామని తెలిపారు. నల్గొండ పట్టణంలో లతీఫ్ సాబ్ దర్గా, బ్రహ్మంగారి మఠం పైకి వెళ్లేందుకు మంజూరు చేసిన ఘాట్ రోడ్ పనులు నడుస్తున్నాయని, రోప్ వే కూడా మంజూరైనట్లు మంత్రి తెలిపారు. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులను వచ్చే మూడు సంవత్సరాల్లో పూర్తి చేసేందుకు ప్రణాళికతో ముందుకెళ్తున్నామని తెలిపారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలో గుర్రంపోడు బ్రిడ్జిని అత్యంత ప్రాధాన్యత క్రమంలో తీసుకుని పూర్తి చేసేందుకు మంజూరు చేయాలని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రికి విజ్ఞప్తి చేశారు. అలాగే నల్గొండ మీదుగా గ్రీన్ఫీల్డ్ రహదారి కార్నర్ నుండి కాకుండా నల్గొండ మధ్యలో వెళ్లేలా చూడాలని కోరారు. బ్రాహ్మణ వెల్లేముల, ఉడుమర్లవద్ద ఆర్వో బీసీలు మంజూరు చేయాలని కోరారు. శాసనసభ్యులు వేముల వీరేశం, బత్తుల లక్ష్మారెడ్డి, కుందూరు జైవీర్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్ చంద్ర పవర్, గ్రంథాలయ సంస్థ జిల్లా అధ్యక్షులు ఆఫీస్ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, గుమ్మల మోహన్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.

# యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలకు భూమి పూజ

(మొదటిపేజీ తరువాయి)

ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల పనులకు మంత్రి భూమి పూజ నిర్వహించారు. నల్గొండ జిల్లాలోని విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించి చేపట్టిన బృహత్తర పాఠశాల యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాల అని, రాష్ట్ర వ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వం 20,000 కోట్ల రూపాయలతో ఇలాంటి పాఠశాలలను డిజైన్ చేసి నిర్మించనున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలోనే నల్గొండ యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాల మొదటిదని, ఇది రికార్డు కావాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్తో పోటీపడి ఈ పాఠశాల నిర్మాణాన్ని అంతకన్నా బాగా తీర్చిదిద్దాలని చెప్పారు. రెసిడెన్షియల్ పాఠశాల పక్కనే మెడికల్ కాలేజ్, నర్సింగ్ కాలేజ్ ఉన్నాయని, నల్గొండలో అన్ని హంగులతో మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఉందని, నల్గొండ జిల్లాను విద్యా హబ్గా మార్చడానికి కృషి చేస్తున్నామని, ఇందులో భాగంగా మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో ఇటీవలే ఎం ఫార్మసీ, ఎల్ఎల్బి కోర్సులు మంజూరు చేయించడం జరిగిందన్నారు. భవిష్యత్తులో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యా సంస్థలను ఏర్పాటు చేసి ఎడ్యుకేషన్ హబ్గా తీర్చిదిద్దుతామన్నారు. విద్యతోనే అభివృద్ధి సాధ్యమని, విద్యార్థులు చదువు పైనే దృష్టి సారించాలని, మధ్యలో బడి మానివేయవద్దని అన్నారు. రాష్ట్రంలో సుమారు 30 లక్షల మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలో విద్యనభ్యసిస్తున్నారని, వారందరినీ ఇలాంటి ఉత్తమమైన పాఠశాలల్లో చదివించి వారికి ఇక్కడే ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నామని, విద్య, ఉపాధిలో తెలంగాణను దేశంలోనే నెంబర్ వన్ స్థానంలోనిలిపేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంతున్నదని తెలిపారు. ప్రస్తుతం నల్గొండలో బాలికలకు ఉద్దేశించి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల మంజూరు కాగా, బాలురకు కూడా ఇలాంటి పాఠశాల నిర్మాణానికి చర్యలుతీసుకుంటామన్నారు. నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి మాట్లాడుతూ తమ నియోజకవర్గంలో కూడా త్వరలోనే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల పనులకు భూమి పూజ చేయనున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ నల్గొండ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను 25 ఎకరాలలో నిర్మించనున్నామని, ఈ పాఠశాలలో మంచి ఫ్యాకల్టీతో పాటు, అన్ని వెసులుబాట్లు ఉంటాయని, పాఠశాల భవనాలు నిర్మాణం వేగవంతంగా పూర్తి చేసేందుకు అడ్వాన్స్ గా నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. నాగార్జునసాగర్ నియోజకవర్గానికి సంబంధించిన యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలకు మంచి స్థలాన్ని గుర్తించడం జరిగిందని, త్వరలోనే అక్కడ శంకుస్థాపన పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు ప్రొఫెషనల్గా తయారవ్వడానికి అవకాశం ఉంటుందని, ఈ పాఠసాల విద్యార్థుల జీవితాల్లో ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. టిజిఈడబ్ల్యు ఎంఐడిసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బాల ప్రసాద్, నల్గొండలో నిర్మిస్తున్న యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాల వివరాలను తెలియజేశారు. అదనపు కలెక్టర్లు జె.శ్రీనివాస్ నారాయణ అమిత్, నల్గొండ ఆర్డీవో అశోక్ రెడ్డి, విద్యాశాఖ అధికారి బిక్షపతి, టిజిఈడబ్ల్యు ఐడిసిడిఈ శైలజ, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, గుమ్మల మోహన్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు ఈ కార్యక్రమల్లో పాల్గొన్నారు.

# రేణికుంటలో నీలి నాలుక వ్యాధి నివారణ టీకాలు పంపిణీ



రాజపేట, మేజర్న్యూస్ : గొర్రెల్లో నీలి నాలుక నివారణకు రాజపేట మండల వ్యాప్తంగా టీకాలను ఉచితంగా ఇవ్వనున్నట్లు మండల పశు వైద్యాధికారి డాక్టర్ చంద్రారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని రేణికుంట గ్రామంలో సోమవారం 593 గొర్రెలకు టీకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీలి నాలుక జబ్బు మరియు కాలిపుండు జబ్బు వర్షాకాలంలో వచ్చే అవకాశం ఉందని గొర్రెల మేకల పెంపకదారులు కొట్టాల చుట్టూ ఉండే పరిసరాలు పరిశుభ్రంగా నీరు నిల్వకుండా ఉంచుకోవాలని, గొర్ల షెడ్లలో సాయంత్రం ఏడు గంటల సమయంలో వాయిల్, వేప ఆకుతో పొగ పెట్టి నీలి నాలుక జబ్బు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వారానికి ఒకసారి కొట్టాలలో పొడి సున్నం చల్లి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గొర్రెల, మేకల కాళ్ళు గిట్టలు, నోటి లోపల, నాలుకను పొటాషియం పెర్మంగానేట్ ద్రావణంతో శుభ్రంగా కడిగి పసుపు గ్లీసరైన్, బోరిక్ యాసిడ్ మిక్స్ చేసి మిశ్రమం తయారుచేసి నాలుక మీద నోట్లో భాగమంతా పూతలాగా రాయాలన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది శ్రీకాంత్, గొర్రెల పెంపకం దారులు తదితరులు ఉన్నారు.

# అల్బండాజోల్ టాబ్లెట్ ద్వారా పిల్లలలో నులిపురుగుల నివారణ

(మొదటిపేజీ తరువాయి)

సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబుతో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నులి పురుగులు శరీరంలోకి ప్రవేశించి పిల్లలలో బలహీనత, రక్తహీనత, ఆకలి లేకపోవడం వంటి సమస్యలకు లోనవుతారని ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఆగష్టు 11న జాతీయ డీవార్మింగ్ డే నిర్వహిస్తుందని తెలిపారు. డిఈఓ, డిఎంహెచ్ఓ, డిడబ్ల్యుఒ, రెసిడెన్సియల్ కో ఆర్డినేటర్లు సమన్వయం చేసుకుంటూ ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, హాస్టల్ వార్డెన్స్ ద్వారా సమావేశం నిర్వహించి అంగన్వాడీ కేంద్రాలలో, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో, రెసిడెన్సియల్ హాస్టల్లో ఉన్న ప్రతి పిల్లవాడికి వైద్య సిబ్బంది ద్వారా అల్బండాజోల్ టాబ్లెట్లు అందించాలని ఆదేశించారు.

***డిఇఇటి...***

నిరుద్యోగ యువత, ప్రైవేటు రంగంలో ఉద్యోగ సమాచారం కొరకు డిఇఇటి (డిజిటల్ ఎంప్లయ్మెంట్ ఎక్సైంజ్ ఆఫ్ తెలంగాణ) అనే ఆన్లైన్ పోర్టల్ ద్వారా తెలుసుకోవచ్చున్నారు. తదుపరి పోస్టల్ని ఆవిష్కరించారు.

***క్షేత్రస్థాయిలో పరిశీలించాలి..***

జిల్లా అధికారులు తమ శాఖ అభివృద్ధి పనులపై అలాగే తమకి కేటాయించిన హాస్టల్స్ పాఠశాలలను తరుచుగా క్షేత్రస్థాయిలో పరిశీలించి తమకి నివేదిక అందజేయాలని తెలిపారు.

***ప్రజావాణి కార్యక్రమంలో...***

రాష్ట్రస్థాయిలో, జిల్లా స్థాయిలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు అధిక ప్రాధాన్యతనిస్తూ ప్రజా సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భూ సమస్యలకి సంబంధించి 57, ఎంపిడిఓలకు 12, మున్సిపల్ కమీషనర్లకి 7, జిల్లా పంచాయితీ అధికారికి 6, మిగిలిన 17 దరఖాస్తులు వివిధ శాఖలకి చెందినవి వచ్చాయని వాటిని పరిష్కరించుట కొరకు సంబంధిత అధికారులకి పంపించటం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ సతీష్ కుమార్, డిఆర్డిఏ పిడి అప్పారావు, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# దోమల వెంకన్నకు పితృవియోగం

## - పలువురు నాయకుల పరామర్శ



మర్రిగూడ, మేజర్న్యూస్ : తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు దోమల వెంకన్న యాదవ్ తండ్రి జంగయ్య ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న టిడిపి మునుగోడు నియోజకవర్గం ఇంచార్జ్ బడుగు లక్ష్మయ్య దామెర భీమనపల్లి గ్రామానికి వెళ్లి వెంకన్నను పరామర్శించారు. జంగయ్య చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన వెంట ఆయా మండలాల టీడీపీ అధ్యక్షులు, టీడీపీ కార్యదర్శులు, చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షులు సుంకరి జంగయ్య గౌడ్, పగడాల లింగయ్య, శ్రీపతి రాంరెడ్డి, కాలనీ వేణుగోపాల్ రెడ్డి, ఎండి షరీఫ్, గడ్డం కృష్ణయ్య, పుప్పాల యాదయ్య, కాసర్ల అంజయ్య, దేవరకొండ సత్తయ్య, వీరమల్ల మల్లేష్, గుణగంటి శ్రీరాములు, సుధాకర్ రెడ్డి, దోమల ముత్తయ్య, బేత నరసింహ తదితరులు ఉన్నారు.

# బీసీలందరూ పార్టీలకతీతంగా ఏకం అవ్వాలి

## - బీసీ యువజన సంఘం

## రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్

మిర్యాలగూడ టౌన్, మేజర్న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి బీసీలందరూ పార్టీలకు అతీతంగా ఐక్యంగా ముందుకు సాగవలసిన సమయం ఆసన్నమైందనీ మిర్యాలగూడలో బీసీ యువజన సంఘం సమావేశంలో బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రాజకీయ రిజర్వేషన్లు సాధన కోసం అన్ని రాజకీయ పార్టీల నాయకులు ఐక్యంగా ముందుకు సాగి మనకు రాజ్యాంగ పదంగా ధక్కవలసినటువంటి బీసీ రిజర్వేషన్లను సాధించుకోవడం కొరకు ఐక్య ఉద్యమాలు చేయవలసిన సమయం ఆసన్నమైందని ఆయన అన్నారు. ఆనాడు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ ఐక్యంగా ఉద్యమం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాం అదే తరహాలో నేడు రాష్ట్రంలో బీసీల ఉద్యమం ఉండబోతుందని ఆయన అన్నారు బీసీ రిజర్వేషన్ల కోసం త్వరలోనే రహదారుల దిగ్బంధం, రోడ్లపై వంటా వార్పు కార్యక్రమాలు చేసే దిశగా అడుగులు వేస్తున్నాం అని ఆయన అన్నారు తెలంగాణ రాష్ట్రంలో రానున్నది బీసీల రాజ్యమే ప్రతి బీసీ సోదరుడు పార్టీలకు అతీతంగా కలిసి ముందుకు సాగాలని అన్నారు. అత్యధికంగా ఓట్లు ఉన్న బీసీలు సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి, కౌన్సిలర్ స్థానాలకే బీసీలు పరిమితం కాదు తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన బీసీలు ఎమ్మెల్యేలు, ఎంపీలుగా ముఖ్యమంత్రిగా చేసే వరకు అందరం కలిసి గట్టిగా పోరాటం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టేటి రమేష్, శంకర్, గంగాధర్, రమేష్, కోటేష్, వీరస్వామి, ఉపేందర్, రవి తదితరులు పాల్గొన్నారు.



# భూ తగాదాలో దాడికి పాల్పడిన ఇద్దరు కానిస్టేబుల్స్ సస్పెన్షన్



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : భూతగాదాలో కొందరిపై దాడికి పాల్పడిన కేసులో 12వ బెటాలియన్ అన్నపర్తిలోని హెడ్ కానిస్టేబుల్స్ విధులు నిర్వహిస్తున్న నేరేడుచర్ల మండలం బక్కయ్యగూడెం గ్రామానికి చెందిన శణం లక్ష్మణరావు, శానం నాగేంద్రబాబును సస్పెండ్ చేస్తూ కమాండెట్ వీరయ్య ఉత్తర్వులు జారీ చేశారు. ఆదివారం పెన్ పహాడ్ పోలీస్ స్టేషన్‌లో తనిఖీలో భాగంగా సూర్యాపేట డిఎస్పి ప్రసన్న కుమార్ తెలిపిన వివరాల ప్రకారం బక్కయ్య గూడెంకు చెందిన సోదరులు శణం రామలింగయ్య, శణం వెంకటేశ్వర్లుకు పెన్ పహాడ్ మండల లింగాల శివారులోని వ్యవసాయ భూమి విషయంలో ఇరువురి మధ్య వివాదం నెలకొంది. గత నెల 3న శానం రామలింగయ్య కుమారుడు భరత్ కుమార్, వ్యవసాయ పనులు చేస్తుండగా శణం వెంకటేశ్వర్లు భార్య వీరభద్రమ్మ ఇద్దరు కుమారులు 12న బెటాలియన్‌లోని హెడ్ కానిస్టేబుల్స్ లక్ష్మణరావు, నాగేంద్రబాబు సైకిల్ చైన్లతో వారిపై దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో రామలింగయ్య భరత్ కుమారులకు తీవ్రంగా గాయాలయ్యాయి. ఈ ఘటనపై బాధితులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరిపారు. సంబంధిత నివేదిక ఆధారంగా ఇద్దరు హెడ్ కానిస్టేబుల్‌ను గౌరవ 12 బెటాలియన్ కమాండెడ్ వీరయ్య సస్పెండ్ చేశారని తెలిపారు. విలేకరుల సమావేశంలో సూర్యాపేట రూరల్ సిఐ రాజశేఖర్, పెన్ పహాడ్ ఎస్ఐ గోపికృష్ణ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ తల్లి ఆలయ విగ్రహ పతిష్ట మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : బీఆర్ఎస్ పాలనలో ఆలయాలకు మహర్దశ వచ్చిందని మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు తెలిపారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో మిర్యాలగూడ మండలంలో కాల్వపల్లి గ్రామంలో ముత్యాలమ్మ తల్లి ఆలయ విగ్రహ పతిష్ట మహోత్సవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో నల్లగొండ జిల్లా రైతు బంధు సమితి మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డితో కలిసి భాస్కర్ రావు పాల్గొన్నారు. అనంతరం భాస్కర్ రావు మాట్లాడారు. సనాతన హిందూ ధర్మరక్ష పరిరక్షణ కోసం కేసీఆర్ విశేష కృషి చేశారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ఆలయాల అభివృద్ధి కోసం, పునర్నిర్మాణం కోసం బీఆర్ఎస్ సర్కారు నిర్విరామంగా కృషి చేసిందని అన్నారు. రాష్ట్రంలోని 4,805 ఆలయాల ధూప, దీప, నైవేధ్యాల కోసం ప్రభుత్వం ప్రతి దేవాలయానికి రూ. 6వేలు చొప్పున గౌరవ వేతనం చెల్లించి ఆదుకున్నదని అన్నారు. దీనిలో రూ. 2వేలు నిత్య పూజల కోసం, రూ. 4 వేలు అర్చకుల కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం కేటాయించిందన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత ఆలయాలకు పునర్వైభవం వచ్చిందన్నారు. తొలుత 3వేల దేవాలయాలకు ధూప,దీప, నైవేధ్యాల కోసం నిధులను కేటాయించిన బీఆర్ఎస్ సర్కార్ క్రమంగా జీవో నెంబర్ 248 ద్వారా 2017, నవంబర్8 నుంచి 4,805 దేవాలయాలకు వర్తింపజేసిందన్నారు. ఈ పథకం ద్వారా బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి నెలా రూ. 25 కోట్లు కేటాయించిందని అన్నారు. రాష్ట్రంలోని దేవాలయాలు కేసీఆర్ కృషితో ఎంతో అభివృద్ధి చెందాయని తెలిపారు. యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి వారి ఆలయ పున:నిర్మాణం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ప్రత్యేక అభివృద్ధి నిధుల ద్వారా ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలను, కామన్ గుడ్ ఫండ్ నిధులతో ఇతర ఆలయాల జీర్ణోద్ధరణ, దేవాలయాల నిర్మాణ పనులను శరవేగంగా కేసీఆర్ సర్కార్ చేపట్టిందన్నారు. భాస్కర్ రావు వెంట జెట్టి లింగయ్య, తలకోప్పుల సైదులు, బిక్షా నాయక్, రామరాజు, చెన్నబోయిన వీరయ్య, పయిడిమర్రి నరసింహ రావు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# పౌరహక్కుల రక్షణకు పద్మనాభ రెడ్డి కృషి మరువలేనిది



కోదాడ, మేజర్‌న్యూస్ : ప్రగతిశీల భావాలతో పౌరహక్కుల రక్షణకు హైకోర్టు సీనియర్ న్యాయవాది ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు స్వర్గీయ పద్మనాభ రెడ్డి అవిశ్రాంత పోరాటం చేశారని పలువురు న్యాయవాదులు పేర్కొన్నారు. సోమవారం ఆయన 12వ వర్ధంతి సందర్భంగా కోదాడ ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అట్టడుగు పేద బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం హైకోర్టులో నిరంతరం న్యాయపోరాటం సాగించి బాధితులకు అండగా నిలిచిన మహనీయుడు పద్మనాభ రెడ్డి అని కొనియాడారు. ఎక్కడ మానవ హక్కుల ఉల్లంఘన జరిగిన తన గళాన్ని వినిపించి బాధితులకు అండగా నిలిచేవారని పేర్కొన్నారు. ఆయనఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి గట్ల నరసింహారావు, కోదాడ అధ్యక్షులు అబ్దుల్ రహీం, కార్యదర్శి వెంకటాచలం, సీనియర్ న్యాయవాది సుధాకర్ రెడ్డి, శరత్ బాబు, యశ్వంత్, సిలివేరు వెంకటేశ్వర్లు, ఉయ్యాల నరసయ్య, హేమలత, మురళి, శ్రీధర్,వెంకన్న, పెద్దబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన తయారీ ప్రదేశాన్ని శుభ్రంగా ఉంచుకోవాలి

## ఎంఇఓ రవినాయక్



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మధ్యాహ్న భోజన తయారీ ప్రదేశాన్ని శుభ్రంగా ఉంచుకోని విద్యార్దులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని త్రిపురారం ఎంఇఓ రవి నాయక్ అన్నారు. సోమవారం మండలంలోని చెన్నైపాలెం ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనంను పరిశీలించి రుచి చూసి వంటకాలు రుచికరంగా చేశారని చెప్పారు. ప్రస్తుత వానాకాలం సీజన్ లో తగు జాగ్రత్తలు తీసుకోనీ వంటలు చేయాలని కోరారు. మెనూ పాటిస్తూనే, శుభ్రత పట్ల జాగ్రతగా వుండాలని తెలిపారు. కార్యక్రమంలో గెజటెడ్ ప్రధానోపాధ్యాయులు ఉమ్మడి సైదిరెడ్డి, ఉపాధ్యాయులు సత్యనారాయణ, సైదయ్య, నరసింహ స్వామి,లక్ష్మి, మాలోత్ దశరథ్ నాయక్, శ్రీనివాస్, విజయలక్ష్మి, నరేందర్, ఝాన్సి, లలిత, బాలునాయక్, తిరుపతమ్మ, సరస్వతి, రాము, విజయలక్ష్మి పాల్గొన్నారు.

# విద్యుత్ ఏఈగా బాధ్యతలు స్వీకరించిన రవివర్మ

నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ ః నేరే డుచర్ల విద్యుత్ ఏఈగా ఏ.రవివర్మ సోమవారం విద్యుత్ కార్యాలయం నందు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ నుండి బదిలీపై నేరేడుచర్లకు వచ్చినట్లు తెలిపారు. మండలంలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. పలువురు విద్యుత్ ఉద్యోగులు రవివర్మను శాలువా, పూలమాలలతో సన్మానించారు.



# 'రాజీవ్ యువవికాసం' అమలు చేయాలి

## ఉద్యోగ ఖాళీలు భర్తీ చేయాలి : డీవైఎఫ్ఐ



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : రాజీవ్ యువ వికాసం పథకాన్ని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని అఖిల భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రవినాయక్, మల్లం మహేష్‌లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కోసం రాజీవ్ యువ వికాసం పథకం కింద రూ. 50 వేల నుంచి రూ. 5 లక్షల వరకు రుణాలిస్తామని చెప్పి నేటికీ ఇవ్వలేదని విమర్శించారు. బడ్జెట్లో రూ. 6 వేల కోట్లు కూడా కేటాయించి ఇవ్వడం మరిచిపోయిందన్నారు. ఇప్పటికే ఆ పథకంలో భాగంగా 16, 25,000కు పైగా నిరుద్యోగులు దరఖాస్తు చేసుకుని రుణాల కోసం ఎదురుచూస్తున్నారని చెప్పారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా లబ్దిదారులకు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం వాయిదా వేసిందన్నారు. సిబిల్ స్కోరు లేకున్నా నిరుద్యోగ యువతకు ఈ పథకాన్ని అమలు చేయాలని, లేనిపక్షంలో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. రాష్ట్రంలో ఆయా శాఖల్లోని ఖాళీ పోస్టులను భర్తీ చేయాలనీ, జాబ్ క్యాలెండర్ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో డి వై ఎఫ్ఐ నాయకులు పాతని శ్రీను,వినోద్ నాయక్, ఆశీర్వాదం, పల్లా బిక్షం, నాగేందరప్రసాద్, వదుద్, నాగరాజు, శ్రీను, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ల అమలుకు 5న సిపిఎం ఆధ్వర్యంలో

# జరిగే ధర్నాను జయప్రదం చేయండి

## సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు

మోతె, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్‌తో ఈ నెల 5న హైదరాబాద్ ఇందిరా పార్క్ జరిగే మహా ధర్నాను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు పిలుపునిచ్చారు. సోమవారం మోతే మండల కేంద్రంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో జరిపిన కులగలన ఆధారంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు అసెంబ్లీలో బిల్లు ఆమోదించి కేంద్రానికి పంపిస్తే కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం బీసీల రిజర్వేషన్లను అడ్డుకుంటుందని ఆరోపించారు. బీసీల రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ తీసుకువచ్చి గవర్నర్కు పంపిస్తే ఆయన కూడా జాప్యం చేస్తున్నారని అన్నారు. దీనివల్ల స్థానిక సంస్థల ఎన్నికలు ఆలస్యం అవుతూ కేంద్రం నుండి గ్రామ పంచాయతీలకు రావలసిన నిధులు రాకుండా పోతున్నాయి అన్నారు. గుజరాత్, ఉత్తరప్రదేశ్, కర్ణాటక, రాజస్థాన్ లాంటి బిజెపి పాలిత రాష్ట్రాలలో ముస్లింలకు రిజర్వేషన్లు అమలు చేస్తున్న బిజెపి తెలంగాణలో మాత్రం అమలుకు అడ్డుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో బీసీల రిజర్వేషన్ బిల్లును పార్లమెంటులో ఆమోదించాలని, చట్టం చేయాలని ఆగస్టు 5న హైదరాబాద్ ఇందిరా పార్క్ దగ్గర మహాధర్నా నిర్వహిస్తున్నామని అన్నారు. బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏకపక్షంగా వ్యవహరించకుండా అందరినీ కలుపుకొని బిజెపి పై ఒత్తిడి తెచ్చి బీసీ రిజర్వేషన్లు అమలు చేసేందుకు ఐక్య పోరాటాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి ములుకూరిగోపాల్ రెడ్డి, మండల కమిటీ సభ్యులు కాంపాటి శ్రీను, కిన్నెర పోతయ్య, కక్కిరేణి సత్యనారాయణ, గుంట గాని ఏసు, సోమ గాని మల్లయ్య, జంపాల స్వరాజ్యం, చర్లపల్లి మల్లయ్య, లచ్చిరాంనాయక్ పాల్గొన్నారు.



# తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేష్ఠకరం



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేష్ఠకర మని అంగన్‌వాడి టీచర్ పాలగుడు జీవమ్మ అన్నారు. సోమవారం మున్సిపాలిటి పరిధిలోని 12వ వార్డు అనుములగూడెంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. వారోత్సవాలలో భాగంగా అన్ని వీధులలో ర్యాలీ నిర్వహించి తల్లపాల ప్రాముఖ్యత, ముర్రుపాల విశిష్ఠత గురించి ఆమె గర్భిణీలు, బాలింతలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు పాల్గొన్నారు.

**మర్రిగూడ :** ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మర్రిగూడలో అంగన్వాడి కేంద్రం వద్ద




తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఆరు నెలలు నిండిన చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. తల్లిపాల యొక్క ప్రాముఖ్యత గురించి తల్లులకు వివరించి అధిక ప్రోటీన్లు కలిగిన ఆకుకూరలు ఆహారాన్ని తీసుకోవాలని ఈ సందర్భంగా వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ యశోద, శ్రీలత, ఏఎన్ఎం అరుణ, ఆశాలు, అంగన్వాడీ టీచర్ రమాదేవి, ఈధ లక్ష్మి, విమలాదేవి తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

**చింతపల్లి :** చింతపల్లి మండలం వెంకటేశ్వరనగర్‌లోనీ అంగన్వాడి రెండవ



కేంద్రంలో తల్లిపాల వారోత్సవ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు. సిడిపిఓ సక్కుబాయి ఆదేశాల మేరకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సువర్వైసర్. సుగుణ హాజరై మాట్లాడారు. అంగన్వాడి కేంద్రాల బలోపేతానికి టీచర్లు కృషి చేయాలన్నారు. కేంద్రాలకు వచ్చే చిన్నారులకు పోషక ఆహారం సక్రమంగా పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్లు బాదేపల్లి స్వప్న, ఆయలు బక్కమ్మ, ప్రభావతి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా తీదేడు 3 అంగన్వాడి సెంటర్‌లో తల్లి పాల వారోత్సవాలు నిర్వహించారు. సూపర్వైజర్ అంజమ్మ, టీచర్ లక్ష్మి తదితరులు ఉన్నారు.

# ఘనంగా కంకణాల ప్రవీణ వెంకటరెడ్డి పుట్టినరోజు వేడుకలు

చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం చాకలి శేరిపెల్లి గ్రామంలో కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు బిఆర్ఎస్ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు. చింతపల్లి మాజీ జెడ్పిటిసి కంకణాల ప్రవీణ పుట్టిన రోజు సందర్భంగా పలువురు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా నాయకులు పూల



యాదయ్య ముదిరాజ్, కొండూరు. శ్రీదేవి శ్రీనివాస్, కురుమేడు మాజీ ఎంపీటీసీ కుంభం శ్వేత శ్రీశైలం గౌడ్, మాచర్ల శ్రీశైలం, బి.నిరంజన్, కే.యాదయ్య, ఆగు తోట నరసింహ, పోల అశోక్, చింతపల్లి మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

## భాజపా రాష్ట్ర కార్యదర్శి సమ్మిడి ప్రకాష్ రెడ్డి



చింతపల్లి, మేజర్‌న్యూస్ : భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు మహా సంపర్క్ అభియాన్‌లో భాగంగా చింతపల్లి మండల కేంద్రంలోని 40వ బూతు అధ్యక్షుడు గజ్జి అభినవ్ ఆధ్వర్యంలో ఇంటింటి ఇంటింటికి భారతీయ జనతా పార్టీ ప్రచారం చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి సమ్మిడి. ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ 11 సంవత్సరాల కాలంలో చేసినటువంటి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ, ప్రపంచంలో భారత దేశాన్ని విశ్వ గురువుగా నిలబట్టే ప్రయత్నం చేస్తున్న నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరచాలని కోరడం జరిగినది. కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ మండలంలోని ప్రతి బూతులో పార్టీని సంస్థగతంగా బలోపేతం చేస్తూ స్థానిక సంస్థ ఎన్నికల్లో మండలంలోని అన్ని ఎంపీటీసీలు ,జడ్పిటిసి, సర్పంచులను మరియు వార్డు మెంబర్లను గెలిపించాలని, ప్రతి కార్యకర్త సైనికుల్లాగా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షులు సముద్రాల నగేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి చనమోని రాములు, మండల ప్రబారి తూటుపల్లి రవి కుమార్, సీనియర్ నాయకులు దావ శ్రీనివాస్, కుకుడపు .రామకృష్ణ, మాజీ సర్పంచ్ బొడ్డు శ్రీనివాస్, శివర్ల రమేష్, నాళ్ళ శివకుమార్, ప్రధాన కార్యదర్శులు వెన్నం శేఖర్, గొడుగు శ్రీనివాస్, గుడ్డేటి మధు, వనం శేషు, కుందేళ్ళ చెన్నయ్య, క్రాంతి రెడ్డి, కట్ట. నరసింహ, జ్ఞానేశ్ తదితరులు పాల్గొన్నారు.

# నులి పురుగుల నివారణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



నూతనకల్, మేజర్‌న్యూస్ : ఈనెల 11న నిర్వహించే జాతీయ నులి పురుగుల నివారణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో సునీత, డిప్యూటీ తహసిల్దార్ వంశీరాజ్ కోరారు.సోమవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం పై మండల స్థాయి అధికారుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల వైద్యాధికారి సందీప్ మాట్లాడుతూ 1నుండి 19 సంవత్సరాలలోపు వయసు గల పిల్లలకు నులిపురుగుల నివారణ కోసం ఆల్బెండజోల్ మాత్రలను తప్పక వేయించవలెనని సూచించారు.ఈనెల 11వ తేదీన అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో, అంగన్వాడి కేంద్రాలలోని పిల్లలందరికి ఆల్బెండజోల్ మాత్రలను మింగించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొని విజయవంతం చేయవలెనని వారు కోరారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ చరణ్ నాయక్,ఏవో మురళి బాబు,ఏఈ అనిల్ కుమార్,ఎంపీఓ శశికళ,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్వస్తి వాచనం, పుణ్యాహవాచనంతో ప్రారంభమైన పవిత్రోత్సవాలు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో పవిత్రోత్సవాలు ప్రారంభమైనాయి. స్వస్తి వాచనం, పుణ్యాహవాచనం, అంకురార్పణ, మత్సంగ్రహణం పూజలతో పవిత్రోత్సవాలు సోమవారం సాయంకాలం ఆలయ అర్చకులు ప్రారంభించారు. వేదమంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ పవిత్రోత్సవాలు నిర్వహించారు. ఈ నెల 4,5,6, మూడు రోజులపాటు పవిత్రోత్సవాలు జరగనున్నాయి. పవిత్రోత్సవాల సందర్భంగా స్వామివారికి జరిగే నిత్య, శాశ్వత, మొక్కు కళ్యాణాలు, సుదర్శన నారసింహ హోమం ఆలయ అధికారులు రద్దు చేశారు. పవిత్రోత్సవాల అనంతరం ఈనెల 7 నుంచి ఆర్జిత సేవలు పునరుద్ధరించనున్నారు. ఏడాది పాటు ఆలయంలో జరిగిన పూజల్లో తెలిసీ తెలియక ఏవైనా తప్పులు జరిగుంటే, ఆ తప్పులు చెరిగిపోవడం కోసం శాస్త్రబద్ధం గా ప్రతి సంవత్సరం పవిత్రోత్సవాలను ఆలయ అర్చకులు నిర్వహిస్తామన్నారు. తెలిసీ తెలియక చేసిన తప్పులను మన్నించి, మాపై కరుణా కటాక్షాలు చూపిం చాలని కోరుతూ స్వామివారికి పవిత్రోత్సవ ఉత్సవాలు జరుపుతామన్నారు. యాదా ద్రి క్షేత్రంలో పవిత్రోత్సవాలను శాస్త్రబద్దంగా వైభవోపేతంగా ఈ పూజల్లో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు. అనుబంధ ఆలయమైన పాతగుట్టలో పవిత్రోత్సవాలు ప్రారంభం.

# పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు

## ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : పేదలందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు అందిస్తుందని గ్రామ గ్రామాన కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే భారీ ఎత్తున అభివృద్ధి జరుగుతుందని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. సోమవారం యాదగిరిగుట్ట మండలం సైదాపురం గ్రామంలో మార్నింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. గ్రామంలో ఏవైనా సమస్యలు ఉన్నాయా గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయా కాలనీలలో తిరుగుతూ పలువురుని పలకరిస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనలో అర్హులందరికీ అభివృద్ధి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని అన్నారు. గత పది సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎక్కడ ఎలాంటి అభివృద్ధి జరగలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోని అన్ని రకాల అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఉత్సాహంతో త్వరితగతిన ఇందిరమ్మ ఇళ్లను నిర్మాణం చేసుకుంటున్నారని అన్నారు. వీరికి హామీ ఇచ్చిన విధంగా గ్రామంలో మొదట ఇంటి నిర్మాణం పూర్తి చేసుకున్న వారికి ఈ యాటతో పాటు పట్టు బట్టలు పెట్టి సత్కరిస్తున్నామని తెలిపారు. ఇదేవిధంగా నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ఇందిర మహిళల లబ్ధిదారులను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. సీఎంరేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు దూసుకుపోతుందని అన్నారు. అనంతరం గుట్టలో లక్ష్మీనరసింహ ఫంక్షన్ హాల్ లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేశారు. ఆయన వెంట సైదాపురం మాజీ ఉపసర్పంచి దుంబాల వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# తెలంగాణ ఉద్యమకారున్ని పరామర్శించిన నోముల భగత్



హాలియా, మేజర్‌న్యూస్ : హాలియా పట్టణం, తెలంగాణ ఉద్యమకారుడు రాజు ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడడం వలన రాజు నివాసానికి వెళ్లి ఎలా జరిగింది వివరాలు తెలుసుకొని పరామర్శించిన లినాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్, రాష్ట్ర మాజీ ఆప్కాబ్ చైర్మన్ యడవెల్లి విజేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు,పిడిగం నాగయ్య, పట్టణం అధ్యక్షులు వడ్డే సతీష్ రెడ్డి, ఎంపీపీ సలహాదారులు చెన్ను సుందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఊర్లగొండ వెంకటయ్య, మాజీ మార్కెట్ డైరెక్టర్ సురభి రాంబాబు, నడ్డి బాలరాజు యాదవ్,12 వ ఇంచార్జ్ మాతంగి కాషయ్య, 10వ వార్డ్ ఇంచార్జ్ దుర్గా రావు, పట్టణం యూత్ అధ్యక్షులు పగడోజు సైదా చారి, పంగ లక్ష్మణ్, కిలారి కృష్ణ,మారుపాక మల్లీకార్జున్, సత్తి తదితర పాల్గొన్నారు.

### విద్యారంగ సమస్యలు పరిష్కరించకుంటే

# స్థానిక సంస్థల ఎలక్షన్లలో మార్పు చూపిస్తాం



హాలియా, మేజర్‌న్యూస్ : భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన సంక్షేమ హాస్టల్ ల సంరక్షణ ప్రభుత్వ విద్యా పరిరక్షణ చేపట్టిన సంఘర్షణ సైకిల్ యాత్ర హలియా చేరుకోవడంతో విద్యార్థులు ఘన స్వాగతం పలికి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. యొక్క ర్యాలీకి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శనిగారపు రజనికాంత్ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రాకముందుకు ఎన్నికల సందర్భంగా రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో మార్పు రావాలి కాంగ్రెస్ రావాలి అనే క సభలలో గొప్ప గొప్ప ఉపన్యాసాలు ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసి తెలంగాణ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి లేని క్యాబినెట్ గా మార్చారని విద్యారంగంపై సమీక్ష చేయలేని గాలి ముఖ్యమంత్రి గాలి మోటార్‌లో ఢీల్లి చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు తప్ప విద్యారంగం పై సమీక్ష చేయలేని పరిస్థితిలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వున్నారని అన్నారు. తక్షణమే పేద మధ్యతరగతి విద్యార్థుల చదువులు ముందు పోవాలంటే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని లేని పక్షంలో భవిష్యత్తులో స్థానిక సంస్థల ఎన్నికల్లో మరొసారి కాంగ్రెస్ సర్కార్ కు విద్యార్థులందరినీ కూడాగట్టి కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచుతామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ హాస్టల్ గురుకులాలు అద్దె భవనాల్లో నడుస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా అద్దె భవనాలకు అద్దె చెల్లించడానికి చేతులు వస్తున్నాయి కానీ సొంత భవనాలు కట్టించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల పట్ల సవతి తల్లి ప్రేమ చూపుతుందని అన్నారు. రాష్ట్రంలో గిరిజన సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు గత ఆరు నెలలుగా విడుదల చేయలేదంటే విద్యార్థుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎంత చిత్తశుద్ధి వుందో అర్థమవుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న ఎస్సీ ఎస్టీ బీసీ బెస్ట్ అవైలబుల్ స్కీం బిల్లులు సైతం బకాయిలో ఉన్నాయంటే తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి విద్యార్థులను ఏమాత్రం పట్టించుకోవడంలేదని అన్నారు. కొన్ని యూనివర్సిటీలు పరిధిలో డిగ్రీ కాలేజీలు బకాయిలో ఉన్న స్కాలర్షిప్ విడుదల చేసేంతవరకు విద్యార్థులకు పరీక్షలు నిర్వహించబోమని స్వయంగా కళాశాల యజమాన్యాలు ఆందోళన చేస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం నిద్రపోతుందని ప్రశ్నించారు. నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన సైకిల్ యాత్రలో విద్యార్థులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు యాత్ర దృష్టికి వచ్చాయని ఇప్పటివరకు విద్యార్థులకు మరియు గురుకులాల్లో చదువుకునే విద్యార్థులకు యూనిఫామ్స్ ఇవ్వలేదని హాస్టల్లో కప్పుకుంటే అందుకు దుప్పట్లు లేక దోమలు కుట్టి విద్యార్థులు విషజ్వరంతో పడుతుంటే బీసీ, ఎస్సీ, ఎస్టీ, సంక్షేమ మంత్రులు కనీసం విద్యార్థుల సంక్షేమం గురించి ఆలోచించకుండా మంత్రులు నిద్రపోతున్నారా అని ప్రశ్నించారు. తక్షణమే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయకుంటే కాంగ్రెస్ ప్రభుత్వన్ని గద్దె దించేందుకు విద్యార్థులను కూడా గట్టి బలమైన సమరశీల పోరాటాలకు సిద్ధం అవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్ ఖమ్మంపాటి శంకర్ రాష్ట్ర కమిటీ సభ్యులు కుర్ర సైదా నాయక్, కోరే రమేష్, కుంచం కావ్య, స్పందన, ముస్కు రవిందర్ బుడిగ వేంకటేష్,మారుపాక కిరణ్, జగదీష్, జగన్ వీరన్న, రాకేష్, భార్గవ్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

# వరి నాట్లు వేసే మహిళా రైతు కూలీలకు లంచ్ బ్యాగులను పంపిణీ



హాలియా, మేజర్‌న్యూస్ : అనుముల, పెద్దవూర మండలాల్లోని వివిధ గ్రామాలకు చెందిన మహిళా రైతు కూలీలకు లిలంచ్ బ్యాగులను పంపిణీ చేసిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండన్న తదనంతరం బుసిరెడ్డి పాండన్న మాట్లాడుతూ గత రెండున్నర సంవత్సరాల నుండి ప్రతి పల్లె, తండా అన్ని గ్రామాలు నేను తిరిగాను. ప్రజలు పడుతున్న బాధలను చుశాను చూస్తున్నాను. ఇప్పటి వరకు మన నాగార్జునసాగర్ నియోజకవర్గంలో 12రకాల సంక్షేమ కార్యక్రమాలు చేయడం జరిగింది. అలాంటి సంక్షేమ కార్యక్రమంలో భాగమే మహిళా రైతు కూలీలకు లంచ్ బ్యాగులను పంపిణీ చేయడం ఒకటి ప్రతి వర్షాకాలంలో వరి నాట్లు వేసే మహిళా రైతు కూలీలు ప్లాస్టిక్ కవర్లులో లంచ్ బాక్సలు పెట్టుకొని పోవడం నేను చుశాను. వారు ఆ ప్లాస్టిక్ కవర్‌ని సంవత్సరాలు వాడుతున్నారు.దాని వలన అంటురోగాలు, పలు రకాల వ్యాధులు ప్రబలి అనారోగ్యానికి గురవుతున్నారు.ఒక్కోసారి ఆ ప్లాస్టిక్ కవర్ ని పొలాల్లో వేస్తున్నారు.ఆ ప్లాస్టిక్ కవర్స్ పొలాల్లో పేరుకుపోయి రైతులకు ఇబ్బంది కలుగుతుంది.దాని వల్ల రైతులకు దిగుబడి కూడా తగ్గుతుంది. ప్లాస్టిక్‌ని నిర్మూలిద్దాం అనే సదుద్దేశంతో ఈరోజు మహిళా రైతు కూలీలకు లంచ్ బ్యాగులను పంపిణీ చేయడం జరిగింది. చేయి చేయి కలుపుదాం... ప్లాస్టిక్‌ని నిర్మూలిద్దాం పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా ముందుకు సాగుదాం మన సాగర్‌ని మెరుగైన సాగర్‌గా రూపుదిద్దుకుందాం అని ప్రజల్ని ఉద్దేశించి ప్రసంగించడం జరిగింది. వీరితో పాటు ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవల్లి దిలీప్ కుమార్ రెడ్డి, అనుముల మండలం మాజీ వైస్ యంపిపి తిరుమలనాథ గుడి మాజీ ఛైర్మన్ బుర్రి రామిరెడ్డి, నెల్లికల్ మాజీ సర్పంచ్ పమ్మి జనార్ధన్ రెడ్డి,పసుల ప్రసాద్,సల్లా అంజిరెడ్డి, చిమట శంకర్, శివ, మాజీ సర్పంచ్ కొట్టె బాలయ్య యాదవ్, షేక్ ముస్తాఫ, చామల మధుసూదన్ రెడ్డి, గజ్జల నాగార్జున రెడ్డి, అనుముల కోటేష్, పొలోజు రమేష్ చారి, గజ్జల శివారెడ్డి, షేక్ అబ్దుల్ కరీం, పాశం శ్రీనివాస రెడ్డి, మహిళా రైతు కూలీలు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఆరోగ్యం విషయంలో అప్రమత్తంగా ఉండాలి

### – మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

### – ఆహారం నాణ్యత విషయంలో జాగ్రత్తగా ఉండాలి

### – హాస్టల్ వార్డెన్‌ల సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

మునుగోడు, మేజర్‌న్యూస్ : విద్యార్థుల ఆరోగ్యం విషయంలో అప్రమత్తంగా ఉండాలనీ మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హాస్టల్ వార్డెన్ లను ఆదేశించారు.సోమవారం మండల కేంద్రంలోనీ అధికారిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ఎస్సీ, బీసీ, ఎస్టీ వసతి గృహాల వార్డెన్‌లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటూ వసతి గృహాలలో ఉండే విద్యార్థిని విద్యార్థుల



మానసిక శారీరక ఎదుగుదలకు ప్రతి ఒక్క హాస్టల్ వార్డెన్ కంకణ్ బద్ధులై పని చేయాలన్నారు. వసతి గృహాల భవనాల పరిస్థితి, మౌలిక సదుపాయాల స్థితి, విద్యార్థిని విద్యార్థుల సంఖ్య, విద్యార్థుల ఆహారం, ఆరోగ్యం, విద్యార్థుల మానసిక శారీరక ఎదుగుదలకు సంబంధించిన అంశాలపై చర్చించారు.విద్యార్థుల శారీరక, మానసిక ఎదుగుదలకు నాణ్యమైన ఆహారం కీలక పాత్ర పోషిస్తుందని ప్రభుత్వం మెస్ చార్జీలు పెంచిన తర్వాత ఆహారం నాణ్యత విషయంలో రాజీ పడొద్దన్నారు. ప్రతి హాస్టల్లో ఎదుర్కొంటున్న సమస్యలను వార్డెన్‌ల ద్వారా తెలుసుకొని ప్రాధాన్యత పనుల వారీగా మౌలిక సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం తరఫున మంజూరు చేయించి చేసే పనులతో పాటు, సత్వరం ఉపయోగంలోకి వచ్చే పనులను చేయిస్తానన్నారు. మొదటి ప్రాధాన్యత పనుల్లో త్రాగునీరు టాయిలెట్స్, డ్రైనేజీ సిస్టం, దోమలు రాకుండా మెష్‌లు సరిగ్గా లేనిచోట వెంటనే కల్పిస్తామన్నారు.హాస్టల్ విద్యార్థులకు ఎటువంటి సమస్య ఉన్న డైరెక్ట్‌గా నాకు గాని నా సిబ్బందికి గాని ఫోన్ చేసి సహాయం తీసుకోవాలనీ తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో మునుగోడు మండలంలోని ఎస్సీ, బీసీ బాయ్స్ హాస్టల్స్, బీసీ గర్ల్స్ హాస్టల్, చండూరు మండలంలోని ఎస్సీ బీసీ బాయ్స్ హాస్టల్స్, ఎస్సీ గర్ల్స్ హాస్టల్, నాంపల్లి మండలంలోని ఎస్సీ బాయ్స్, ఎస్‌సి గర్ల్స్ హాస్టల్స్, గట్టుప్పల్ మండలంలోని ఎస్టీ బాయ్స్ హాస్టల్, మర్రిగూడ మండలంలోని ఎస్టీ ఎస్సీ బీసీ బాయ్స్ హాస్టల్ల వార్డెన్లు పాల్గొన్నారు.

### ప్రభుత్వం మెస్ చార్జీలను పెంచింది

# విద్యార్థుల నోటికాడి బువ్వ విషయంలో నిర్లక్ష్యం చేయొద్దు

### హాస్టల్ వార్డెన్‌ల సమీక్షలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

చండూర్, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటూ వసతి గృహాలలో ఉండే విద్యార్థిని విద్యార్థుల మానసిక శారీరక ఎదుగుదలకు ప్రతి ఒక్క హాస్టల్ వార్డెన్ కంగన బద్ధులై పని చేయాలన్నారు గౌరవ మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి . మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ఎస్సీ బీసీ ఎస్టీ వసతి గృహాల వార్డెన్ లతో మునుగోడు లోని క్యాంపు కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.. వసతి గృహాల భవనాల పరిస్థితి, మౌలిక సదుపాయాల స్థితి, విద్యార్థిని విద్యార్థుల సంఖ్య, విద్యార్థుల ఆహారం, ఆరోగ్యం, విద్యార్థుల మానసిక శారీరక ఎదుగుదలకు సంబంధించిన అంశాలపై చర్చించారు. విద్యార్థుల శారీరక మానసిక ఎదుగుదలకు నాణ్యమైన ఆహారం కీలక పాత్ర పోషిస్తుందని ప్రభుత్వం మెస్ చార్జీలు పెంచిన తర్వాత ఆహారం నాణ్యత విషయంలో రాజీ పడొద్దన్నారు.. భవిష్యత్ తరాలను తయారు చేసే గురుతర బాధ్యత వసతిగృహాల వార్డులపై ఉందని ప్రతి అధికారి గుండె మీద చేయి వేసుకుని ఆత్మ విమర్శ చేసుకొని కమిట్మెంట్తో పని చేయాలని సూచించారు. అనంతరం ప్రతి హాస్టల్లో ఎదుర్కొంటున్న సమస్యలను వార్డెన్‌ల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే ప్రాధాన్యత పనుల వారీగా మౌలిక సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.. ప్రభుత్వం తరఫున మంజూరు చేయించి చేసే పనులతో పాటు, సత్వరం ఉపయోగంలోకి వచ్చే పనులను చేయిస్తానన్నారు.. మొదటి ప్రాధాన్యత పనుల్లో త్రాగునీరు టాయిలెట్స్, డ్రైనేజీ సిస్టం, దోమలు రాకుండా మెష్ లు సరిగ్గా లేనిచోట వెంటనే కల్పిస్తామన్నారు.. హాస్టల్ విద్యార్థులకు ఎటువంటి సమస్య ఉన్న డైరెక్ట్‌గా నాకు గాని నా సిబ్బందికి గాని ఫోన్ చేసి సహాయం తీసుకోమన్నారు. విద్యార్థుల ఆరోగ్య మిషన్లో అప్రమత్తంగా ఉండాలని తరచుగా విద్యార్థులకు హెల్త్ చెకప్‌లు చేయించాలని సూచించారు.. ప్రతి విద్యార్థికి సిబిపి పరీక్షలు నిర్వహించి ఎప్పటికప్పుడు విద్యార్థుల ఆరోగ్యాన్ని పరిశీలించాలన్నారు.. ప్రతి మూడు నెలలకు ఒకసారి విద్యార్థిని విద్యార్థుల బరువును చూడాలని ఎదిగే వయసు కావడం వల్ల సరిపడా నాణ్యమైన ఆహారాన్ని అందించాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో మునుగోడు మండలంలోని ఎస్సీ, బీసీ బాయ్స్ హాస్టల్స్, బీసీ గర్ల్స్ హాస్టల్, చండూరు మండలంలోని ఎస్సీ, బీసీ బాయ్స్ హాస్టల్స్, ఎస్సీ గర్ల్స్ హాస్టల్, నాంపల్లి మండలం లోని ఎస్సీ బాయ్స్ ఎస్ సి గర్ల్స్ హాస్టల్స్, గట్టుప్పల్ మండలంలోని ఎస్టీ బాయ్స్ హాస్టల్, మర్రిగూడ మండలంలోని ఎస్టీ ఎస్సీ బీసీ బాయ్స్ హాస్టల్ల వార్డెన్లు పాల్గొన్నారు.

# చలో ఢిల్లీకి బయలుదేరిన కాంగ్రెస్ నాయకులు



మోత్కూర్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలో తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలో (6 తేదీన) జంతర్ మంతర్ వద్ద చేపట్టే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెలు సూచన మేరకు ఉమ్మడి మోత్కూర్ మండలం నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం బయలుదేరారు. బయలుదేరిన వారిలో కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాలెంల విద్యాసాగర్, పనకబండ మాజీ సర్పంచ్ సుదగాని పాండు గౌడ్, అడ్డగూడూర్ మాజీ సర్పంచ్ గోలి రాంరెడ్డి, కాంగ్రెస్ నాయకులు నిమ్మనగోటి యాదా రాములు తదితరులు ఉన్నారు.

# శుద్ధి చేసిన తాగునీటిని ప్రతి గడపకు అందించాలి

### – మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

### – మునుగోడు నియోజకవర్గానికి 70 ఎమ్ఎల్‌డి అవసరం

మునుగోడు, మేజర్‌న్యూస్ : శుద్ధి చేసిన తాగునీటిని ప్రతి గడపకు అందించాలనీ మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం మండల కేంద్రంలోనీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మిషన్ భగీరథ అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గానికి సరిపడా శుద్ధిచేసిన త్రాగు నీరు అందించాలంటే లింగోటం నుండి 70 ఎంఎల్డి నీటిని తీసుకోవాలన్నారు. ప్రస్తుతం లింగోటం వద్ద 70mld నీరు లభిస్తున్నప్పటికీ దేవరకొండ నియోజ కవర్గం కూడా ఇక్కడినుండే తాగునీటి సరఫరా అవుతుందన్నారు. దేవరకొండ నియోజకవర్గానికి ప్రత్యేకంగా 50mld నీటిని అందించే విధంగా నీటి శుద్ధి ప్లాంట్లను నిర్మిస్తేనే ఇది సాధ్యమవుతుందన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ నారాయణపూర్ మండలాలకు ప్రతిరోజు సరిపడా శుద్ధి చేసిన తాగునీటి అందించాలంటే లింగోటం నుండి 70mld నీటిని తీసుకోవాల్సి ఉంటుందన్నారు. కాంటూరు రేఖల ప్రకారం లింగోటం నుండి అందించడం తప్ప వేరే ప్రత్యామ్నాయం లేదని అన్నారు. గ్రామాలలో శుద్ధిచేసిన మిషన్ భగీరథ నీరు అందించాల్సిన బాధ్యత మిషన్ భగీరథ అధికారులపైనే ఉందన్నారు. బోర్ వాటర్, మిషన్ భగీరథ వాటర్ వేర్వేరు పైపులైన్ల ద్వారా అందించాలన్నారు. నీరే మనిషికి జీవనాధారం అని, శుద్ధి చేయని నీటిని తాగడం వల్ల ప్రజలు 90% రోగాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి మనిషి తక్కువ తిని ఎక్కువ నీరు తాగితేనే ఆరోగ్యంగా ఉంటారని ఎక్కువ నీరు తాగాలంటే మిషన్ అధికారులు బాగా పనిచేయాలని చురకలు అంటించారు. మిషన్ భగీరథ నీటి సరఫరా పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని,మిషన్ భగీరథ నీటి సరఫరా పై ఇప్పటినుండి ప్రతి నెల సమీక్ష నిర్వహిస్తామన్నారు. ఈ సమీక్ష సమావేశంలో అన్ని మండలాల ముఖ్య నాయకులతో పాటు ఈఈ భువనగిరి కరుణాకరన్, ఈఈ లక్ష్మీనారాయణ, ఈ ఈ శాంతి కుమారి, డిఈ లు దీన్ దయాల్, సంపత్ లు,ఏఈలు పాల్గొన్నారు.



# చెరువులను కబ్జా చేస్తే ఊరుకునేది లేదు

### – మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

### - చెరువులు నిండుగా ఉంటే జీవజాతులు సంతోషంగా ఉంటాయి

### - కబ్జాలను పరిశీలించడానికి కంప చెట్లలో ప్రయాణం





మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు నియోజకవర్గంలో చెరువులను కబ్జా చేస్తే ఊరుకునేది లేదని మనుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి హెచ్చరించారు. సోమవారం ఉదయం మునుగోడు పట్టణాన్ని అనుకొని ఉన్న పెద్ద చెరువును మార్నింగ్ వాక్ చేసుకుంటూ పరిశీలించారు. 395 ఎకరాలు ఉన్న మునుగోడు పెద్ద చెరువు మొత్తం కబ్జాకు గురైందని స్థానిక నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా పెద్ద చెరువును, చెరువు కట్టను, అలుగును పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక తహసిల్దారు, సర్వేయర్ స్థానిక ఎంపీడీవోలతో కలిసి కట్ట మీదే రెవెన్యూ మ్యాప్‌ను పరిశీలించారు. చెరువులు నిండుగా ఉంటే జీవజాతులు సంతోషంగా ఉంటాయని జీవజాతులన్నీ ఉన్నచోట జీవై వైవిధ్యం ఉట్టి పడుతుం దన్నారు. బ్రాహ్మణ వెల్లంల రిజర్వాయర్ నుండి లింకు కాలువల ద్వారా అన్ని చెరువులు నింపే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నాం అన్నారు. జీవవైవిద్యానికి ఆలవాలం చెరువులు అని తెలిపారు. రెవిన్యూ రికార్డులు, రెవెన్యూ మ్యాప్ ప్రకారం చేపట్టాల్సిన పనులను అధికారులకు సూచించారు. మొత్తంగా ఎంగేజ్మెంట్ సర్వే నిర్వహించి చెరువు కబ్జాకు గురైతే ఆ కబ్జా చేసిన వారికి నోటీసులు పంపించి చెరువు బార్డర్స్ ఫిట్ చేయాలనీ ఆదేశించారు. చెరువు కట్టను స్ట్రెంతెన్ చేసి వెడల్పు చేయాలన్నారు. చెరువు లోపలి భాగం వరకు లోతుగా మట్టిని తొలగించి చెరువు నిండుగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాబోయే కాలంలో చెరువులను సుందరీకరణ చేస్తామని నల్గొండ రోడ్డు నుండి నార్కెట్పల్లి రోడ్డు వరకు కట్టమీదగా రోడ్డు వెడల్పు పనులు కూడా చేపడుతామని అన్నారు. చెరువు ల్యాండ్ తో పాటు ఎఫ్టిఎల్ ల్యాండ్ ఎంత ఉంది అనేది కూడా నివేదిక సమర్పించాలని స్థానిక తాసిల్దార్ కి ఆదేశించారు. ఆయన వెంట మునుగోడు ఇంచార్జి తహసీల్దార్ నెలపట్ల నరేష్, మునుగోడు ఇన్చార్జి ఎంపీడీవో విజయభాస్కర్, నీటిపారుదల శాఖ డి.ఈ ప్రేమ్ కుమార్, సర్వేయర్ నాగేశ్వరరావు, యువజన కాంగ్రెస్ నల్గొండ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి, మాజీ ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, తాజా మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న,కాంగ్రెస్ పార్టీ మునుగోడు పట్టణ అధ్యక్షుడు ఆరేళ్ల సైదులు, మాజీ యువజన కాంగ్రెస్ నల్గొండ జిల్లా అధ్యక్షుడు పాల్వాయి జితేందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి పందుల భాస్కర్, మాజీ సర్పంచ్ జక్కలి శ్రీను యాదవ్, జిట్టగోని సైదులు, దుబ్బ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

### మార్నింగ్ వాక్ చేస్తూ..

# వ్యాపారస్తులతో ఆత్మీయ పలకరింపు

### – ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

### – లాభ నష్టాలపై ఆరా తీయడంపై సంతోషం వ్యక్తం చేసిన వ్యాపారస్తులు



మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సోమవారం ఉదయం మార్నింగ్ వాక్ చేస్తూ కొంతసేపు హడావుడి చేశారు. ఈ సందర్భంగా రాజస్థాన్ టీ స్టాల్ వద్ద ఆగి స్థానికులతో కలిసి టీ తాగారు. చాయిలో ఎటువంటి పాలు వాడుతున్నారు.టీ పౌడర్ ఎక్కడినుండి తీసుకొస్తున్నారనీ చాయ్ వ్యాపారం ఎలా నడుస్తుందనే విషయాలపై ఆరా తీశారు. స్వయంగా కార్యకర్తలకు టీ అందించారు. పక్కన పూలమ్మే యువతి వద్దకు వెళ్లి ప్రతిరోజు పూలమ్మితే ఎంత వస్తుందని అమ్మ నాన్న ఏం చేస్తారని వాళ్ళ జీవనశైలిని పరిశీలించారు. దీంతో వ్యాపారస్తులు సంతో షం వ్యక్తం చేశారు. అనంతరం పట్టణంలో పలు షాపులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్వీట్ షాప్‌లోకి వెళ్లి సమోసాల తయారీ స్వీట్ల తయారీకి ఎటువంటి నూనె వాడుతున్నారని నూనె ప్యాకెట్లను పరిశీలించారు. అవి ఎక్కడ నుండి తీసుకొ స్తున్నారు. ఎన్నిసార్లు వాడుతున్నారు, రీసైకిలింగ్ చేస్తున్నారా విషయాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి షాపులో కల్తీ పాలు, కల్తీ పదార్థాలు కల్తీ నూనెలు విక్రయి స్తున్నారని విషయాలకు సంబంధించి ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిం చాలని స్థానిక అధికారులను ఆదేశించారు. కల్తీ పదార్థాల వల్ల ప్రజలందరూ అనారోగ్యాల పాలవుతున్నారని 90 శాతం రోగాలకు కల్తీనే ప్రధాన కారణమని కల్తీనిని నిర్మూ లించాల్సిన అవసరం బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు. అన్ని రోగాలకు ఆయి లే కారణం అన్నారు. కల్తీ నూనె, కల్తీ పాలు, కల్తీ పదార్థాలు మును గోడులో ఉండొ ద్దనీ సూచించారు. మునుగోడు నియోజకవర్గ ప్రజల ఆరోగ్యం మాకు ముఖ్యం అని స్పష్టం చేశారు. ఆయన అధికార్లు,తాజా మాజీ ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

# విద్యార్థులకు చట్టాలపై వాహనం కలిగి ఉండాలి

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ.జయరాజు

తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : విద్యార్థులు చుట్టాలపై అవగాహన కలిగి ఉండాలని,జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. జయరాజు సూచనల మేరకు,సంస్థ కార్యదర్శి వి.మాధవిలత రాంపూర్ తండాలోని కె. జి. బి. వి పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల,భవిత పాఠశాలను సందర్శించి,వసతుల లేమిపై తగిన సూచనలు చేసి మెరుగుపరిచేలా తక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపి విద్యార్థులకు బాల్య వివాహాల నిర్మూలన , బాల కార్మిక నిషేదము, వికలాంగుల హక్కులు దానికి సంబంధించి ధృవీకరణ పత్రాలు, బాలల ఆధార్ ఎన్రోల్మెంట్ ప్రక్రియ, మానవ అక్రమ రవాణ మరియు పనిచేసేచోట మహిళలపై లైంగిక వేధింపులు మొదలగు అంశాలపై అవగాహన కల్పించారు. ఆ తదుపరి బొమ్మలరామారం, తుర్కపల్లి లోని బాలల సంరక్షణ కేంద్రాలను సందర్శించి , నిర్వహణకై తగు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ న్యాయ సహాయ న్యాయవాది నాగరాజు, పాఠశాల ప్రధానోపా ధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రమాదాలు జరిగినప్పుడే స్పందిస్తారా

## జరగరానిది జరిగితే ఎవరిది బాధ్యత

## – పట్టించుకోని మున్సిపల్ అధికారులు

## – నడి రోడ్డు పైనే తోపుడు బండ్ల పార్కింగ్

## సగానికి సగం రోడ్డు మీదనే పార్కింగ్





నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ ః పట్టణంలో వివిధ రోడ్ల ఉన్న కొబ్బరి బొండాల షాపులు, వివిధ జూస్, అరటి పండ్ల వ్యాపారాలు నడుపుతూ జీవనం సాగిస్తున్న తోపుడు బండ్లు సగానికి సగం పార్కింగ్ చేస్తూ పెట్టుకుని రోడ్ల మీదకి పెట్టడంతో నిత్యం రద్దీగా పట్టణంలోని వివిధ రోడ్లలోకి భారీ వాహనాలు పోయేందుకు వీలు లేకుండా తోపుడు బండ్లు నడిరోడ్డు మీదనే వ్యాపారాలు కొనసాగిస్తుండటంతో ట్రాఫిక్ అంతరాయం కలుగుతుంది. రోడ్డు వెడల్పులో భాగంగా అన్ని దుకాణాలు వెనుకకు జరిగిన కొబ్బరిబొండాల షాపులు, తోపుడు బండ్లు, రోడ్డు మీద వివిధ వ్యాపారాలు చేస్తున్న తోపుడు బండ్లతో మాత్రం రోడ్డుమీదనే పెట్టి ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తున్నారు. అయినప్పటికి ఏ అధికారికి కనిపించ కపోవడం దురదృష్టకరం.ఆ ప్రాంతంలో నిత్యం ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. అక్కడ ఉన్నటువంటి కొబ్బరిబొండాల షాపు, తోపుడు బండ్లను తీసివేయడానికి మున్సిపాలిటి అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకోని పరిస్థితి. అంటే రోడ్డుకు అడ్డంగా ఉన్న షాపులను తోపుడుబల్లను జరిపంచడానికి అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారు. మరి అక్కడ జరిగే ప్రమాదాలకు మున్సిపాలిటి యజమాన్యం కానీ, సంబంధిత అధికారులు కానీ బాధ్యత వహిస్తారా ఇలానే ఉంటే ప్రమాదాలు నిత్యం జరుగుతూనే ఉంటాయి కాబట్టి అక్కడ ఉన్న కొబ్బరిబొండాల షాపులు, తోపుడు తీసివేయడం కానీ, వెనుకకు జరిపే ప్రయత్నం గానీ చేఇ పాదాచారులకు, వాహనదారులకు ఎటువంటి ప్రమాదాలు జరగకుండా చూడాల సామాజిక కార్యకర్త జింకల భాస్కర్ కోరారు.కాగా ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్‌రెడ్డిని వివరణ అడగగా రోడ్డుకు అంతరాయం కలిగించి ఉండటం నిజమే అయితే వెంటనే తొలగిస్తామన్నారు.

# విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలను సాధించాలి

## - కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్






పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలను సాధించాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ తెలిపారు. తమ పిల్లలను బాగా చదివిస్తే వివిధ శాఖల ఉద్యోగాలలో స్థిరపడి వారు భవిష్యత్తు బాగుండాలని కోరుకునే తల్లిదండ్రుల ఆశలను అడియాస పాలు చేయకుండా కస్టమనకుండా ఇష్టంతో కష్టపడి చదివినప్పుడే కన్న తల్లిదండ్రుల జన్మ సార్ధకమవుతుందని ఆయన అన్నారు. సోమవారం పెన్‌పహాడ్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం. తాసిల్దార్ కార్యాలయమును ఆయన ఆకస్మిక తనఖీ నిర్వహించి మాట్లాడారు. పెన్‌పహాడ్ జడ్పీ హైస్కూల్లో పదవ తరగతికి చెందిన ఇంగ్లీష్, తెలుగు మీడియం క్లాస్ రూములలోకి వెళ్లి పిల్లలతో పాటు బెంచిపై కలెక్టర్ కూర్చున్నారు. ఇంగ్లీష్ సబ్జెక్టు బోధిస్తున్న ఉపాధ్యాయుడు కృష్ణ ప్రసాద్. తెలుగు మీడియంలో బయో సైన్స్ బోధిస్తున్న ఎస్ ఉపేందర్ బోధిస్తున్న తీరును ఆయన పరిశీలించాడు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ ఉపాధ్యాయులు బోధిస్తున్న అన్ని సబ్జెక్టులు అర్థమవుతున్నాయా మధ్యాహ్నం భోజనం తీరు ఎలా ఉంది. అని అడిగి తెలుసుకున్నారు. మీ తల్లిదండ్రులు మిమ్మల్ని కష్టపడి చదివిస్తున్నారు. ఉపాధ్యాయులు చెప్పే సబ్జెక్టులను పూర్తిగా అర్థం చేసుకొని ఇష్టంతో చదువుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. ఉత్తమ ఫలితాలు సాధించే విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేస్తానని తెలిపారు. మీరు భవిష్యత్తులో ఏఏ ఉద్యోగాలలో స్థిరపడాలని ఉందో రెండు నిమిషాలు కండ్లు మూసుకొని నాతో చెప్పాలని తెలిపారు. పిల్లలు రెండు నిమిషాలు కండ్లు మూసుకొని కండ్లు తెరిచిన తర్వాత ఒక్కొక్కరిని అడిగి తెలుసుకున్నారు. పోలీస్, కలెక్టర్, డాక్టర్, ఆర్మీ సోల్జర్స్ అవుతామని విద్యార్థులు రకరకాల అభిప్రాయాలు తెలిపారు. మీరు ఆ ఉద్యోగంను ఎందుకు కోరుకుంటున్నారని కలెక్టర్ అడగగా విద్యార్థులు ఇచ్చిన సమాధానంతో –కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. కలెక్టర్ పదవ తరగతి విద్యార్థులందరికీ నోట్ బుక్స్ పెన్నులు పంపిణీ చేశారు. హైస్కూల్ ఉపాధ్యాయ సిబ్బందితో సమావేశమయ్యారు. విద్యార్థిని విద్యార్థులకు నాణ్యతతో కూడిన విధ్యా బోధన చేయాలన్నారు. ఎల్ఐపి ప్రోగ్రామ్ సమర్థవంతంగా అమలు పరచాలన్నారు. మధ్యాహ్నం భోజనం మెనూ పాటించాలన్నారు. ఉపాధ్యాయుల హాజరు శాతం తక్కువ ఉండకూడదు అన్నారు. విద్యార్థులను క్రమశిక్షణతో ఉండే విధంగా చూడాలన్నారు. హైస్కూల్లో డైనింగ్ హాల్ మంజూరు చేసే విధంగా సహకరించాలని ఎంఈఓ రవి కలెక్టర్‌ని కోరాడు. త్వరలోనే ఏర్పాటు చేస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. అనంతరం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం పరిశీలించాడు. నల్లాల వద్ద ఈగలు రాకుండా చూడాలన్నారు. వంట గదులను బియ్యం కూరగాయలను పరిశీలించాడు. పదవ తరగతి బాలికలతో క్లాస్ రూమ్‌లో కాసేపు ఏకాంతంగా మాట్లాడారు. బాలికలు ఆడుతున్న వాలీబాల్ ఆటలను కొద్దిసేపు తిలకించారు. తమ పాఠశాలకు ప్రహరి గోడ ఏర్పాటు చేయాలని కేజీబీవీ ఎస్ఓ ఆసియా జబీన్ బేగం కలెక్టర్‌ని కోరారు. త్వరలో ఏర్పాటు చేయుటకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కేజీబీవీ ఉపాధ్యాయ సిబ్బందితో కలెక్టర్ ఫోటో దిగారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయం ఉద్యోగస్తులతో సమావేశమయ్యారు. రెవెన్యూ శాఖ పరంగా ఒక్కొక్కరిని నిర్వహిస్తున్న పనులపై అడిగి తెలుచుకున్నాడు. కలెక్టర్ వారితో మాట్లాడుతూ భూభారతి దరఖాస్తుల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. రెవెన్యూ సిబ్బంది నిర్వహిస్తున్న పనుల పై కలెక్టర్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ధరావత్తు లాలునాయక్, ఎంపీడీవో జానయ్య మండల విద్యాధికారి నకిరేకంటి రవి, ఆర్ఐలు రంజిత్ రెడ్డి, అజీజానిషా, కేజీబీవీ ఎస్ఓ ఆసీయాజబీనా బేగం, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు వివిధ శాఖల మండల అధికారులు పాల్గొన్నారు.

# ఏఎమ్మార్పి కాలువ నుండి సాగునీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి



గుర్రంపోడ్, మేజర్ న్యూస్ : సోమవారం నాగార్జున సాగర్ నియోజకవర్గం గుర్రంపోడ్ మండలంలోని పిట్టలగూడెం వద్ద గల ఏఎమ్మార్పి కాలువ డి-22 నుండి ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి సాగునీటిని విడుదల చేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని, రైతుల సంక్షేమం కోసం నిరంతరం పని చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, మండల నాయకులు పాల్గొన్నారు.

# గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థినికి అభినందనలు




కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ పట్టణంలోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని రిశ్విని ఖమ్మంలో జరిగిన జాతీయస్థాయి కరాటే పోటీలలో అండర్ 12 విభాగంలో గోల్డ్ మెడల్ సాధించిన సందర్భంగా సోమవారం పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటనారాయణ ఆధ్వర్యంలో విద్యార్థినిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరెన్నో పథకాలు సాధించి చదువుతోపాటు క్రీడల్లోను రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ గోవర్ధన్, ఉపాధ్యాయులు కన్నయ్య, రాయుడు, నాంచారయ్య, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తకు ఆర్థిక సాయం చేసిన ఎమ్మెల్యే



గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : అనారోగ్యంతో బాధపడుతున్న తమ పార్టీ కార్యకర్తకు ఆర్థిక సాయం చేసి భరోసా కల్పించాడు నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి. వివరాల్లోకి వెళితే నాగార్జున నియోజకవర్గం గుర్రంపోడ్ మండలంలోని కొప్పోలు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఐతరాజు రాము గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఇదే విషయం స్థానిక నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి సోమవారం కార్యకర్త రాము ఇంటికి వెళ్లి మనో ధైర్యం కల్పించి రూ.25000ల ఆర్థిక సాయం చేసాడు. తనను నమ్ముకున్న కార్యకర్తలకు ఎల్లా వేళలా అండగా ఉండడం నా బాధ్యత అని ఈ సందర్బంగా అన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.